◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

NEED24 NEWS
నీడ్ 24 న్యూస్
ప్రతి వార్త, ప్రతి నగరం

◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

DIGITAL E-PAPER

PRGI APPLICATION UNDER PROCESS
Application No. T/GJ/2026/0619/2304/1577

GST
GSTIN 24CINPG0564Q1ZT

UDYAM REGISTERED
UDYAM-GJ-14-0003714

◆ DIGITAL NEWS NETWORK ◆
భారత విశ్వసనీయ బహుభాషా డిజిటల్ న్యూస్ నెట్‌వర్క్
11+ Languages | 24×7 Live | e-Paper Daily

మా App డౌన్‌లోడ్ చేయండి
Download on the App Store
GET IT ON Google Play

www.need24.digital
info@need24.in
+91 98700 06472
FOLLOW US:

తేజ్ | సటీక్ | నిష్పక్ష | జనహిత్ మే | సచ్ కీ ఆవాజ్ | జన-జన్ కీ ఆవాజ్ | నిడర పత్రకారిత

TELANGANA | నీడ్ 24 న్యూస్ · ప్రతి వార్త, ప్రతి నగరం | 04 November 2026

POLITICS

తణుకు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కౌంట్‌డౌన్ ప్రారంభం



తణుకు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కౌంట్‌డౌన్ మంగళవారం సాయంత్రంతో ప్రారంభమైంది. ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత అభ్యర్థులు గెలుపు లెక్కల్లో నిమగ్నమై, ఫలితాలపై దృష్టి సారించారు.


అధికారులు పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను దాదాపు పూర్తి చేశారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల పరిశీలన, పోలింగ్ సిబ్బంది నియామకం, కేంద్రాల వద్ద మౌలిక ఏర్పాట్లు పూర్తిగా అమలు చేయబడ్డాయి.

ఈ సిద్ధతలతో, తణుకు నియోజకవర్గంలో ఎన్నికలు సజావుగా నిర్వహించబడే అవకాశం ఉంది. అన్ని పక్షాలు ఎన్నికల ప్రక్రియను న్యాయంగా, పారదర్శకంగా జరుపుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి.

— Mantha Bhanuprakash

LOCAL

హైదరాబాద్ లో ఘోర రోడ్డు ప్రమాదం,13 ఏళ్ళ బాలిక మృతి.



హైదరాబాద్-కూకట్‌పల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రోహిత, అక్టోబర్ 20న తన కుటుంబంతో కలిసి గుడి నుంచి తిరిగి వస్తుండగా బాలానగర్ ఫ్లైఓవర్ సమీపంలో వేగంగా వచ్చిన లారీ వీరి ఆటోను వెనుక నుంచి ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆమెను అత్యవసర చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఎంత ప్రయత్నించినప్పటికీ, అక్టోబర్ 30న ఆమె బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారు.

పుట్టెడు దుఃఖంలోనూ రోహిత తండ్రి నారాయణరావు మరియు కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ జీవన్‌దాన్ కార్యక్రమం ద్వారా ఆమె అవయవాలను దానం చేయడానికి అంగీకరించారు.

ఆరుగురు రోగులకు పునర్జన్మ ప్రసాదించిన రోహిత అవయవాలు. రోహిత కుటుంబం చేసిన ఈ నిస్వార్థ త్యాగాన్ని మరియు గొప్ప నిర్ణయాన్ని పోలీసు ఉన్నతాధికారులు, ప్రజలు అభినందించారు

— Kranthi Kumar, Hyderabad

POLITICS

కేంద్ర హోమ్ శాఖ మంత్రి కలిసిన మెగాస్టార్ చిరంజీవి మరియు రామ్ చరణ్.



హైదరాబాద్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్ . ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (AI) డీప్ ఫేక్స్ మరియు మార్ఫింగ్ వీడియోల వల్ల సినిమా పరిశ్రమలోని కళాకారులకు కలుగుతున్న నష్టం, వారి వ్యక్తిగత గౌరవానికి భంగం కలుగుతున్న తీరు గురించి అమిత్ షాకు వివరించారు. కళాకారుల వ్యక్తిగత హక్కులు, గౌరవానికి భంగం కలిగించే ఇటువంటి చర్యలను అరికట్టేందుకు కఠినమైన చట్టాలు, శిక్షలు అమలు చేయాలని కోరారు. ఈ అంశంపై అమిత్ షా సానుకూలంగా స్పందిస్తూ కళాకారుల రక్షణకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

— Kranthi Kumar, Hyderabad

BUSINESS

వ్లిన్ అల్యూమినియం విండోస్ మరియు డోర్స్ పేరుతో పెద్ద మోసం



అల్యూమినియం డోర్స్ అండ్ విండోస్ కంపెనీ అని చెప్పి, వారంగల్ మరియు హనమ్కొండ జిల్లాల్లో, తెలంగాణ రాష్ట్రంలో, అనేక జిల్లాల డీలర్లను నియమించి, డీలర్షిప్ డిపాజిట్ రుసుము అని ప్రతి డీలర్‌కి 2 లక్షల నుండి 3 లక్షల వరకు తీసుకుని, ఒక సేల్ మేనేజర్‌ను నియమించి, కస్టమర్ల నుండి డీలర్లతో సంబంధం లేకుండా, ప్రతి కస్టమర్ నుండి కనీసం 2 లక్షల నుండి 4 లక్షల వరకు తీసుకుని, అల్యూమినియం విండోస్ పదార్థాన్ని డెలివరీ చేస్తామని చెప్పి, సేల్స్ మేనేజర్‌కి మరియు డీలర్లకు మోసం చేసి, మొత్తం 12 లక్షల నుండి 15 లక్షల వరకు చోరించుకున్నారు. వ్యక్తి పేరు సయీద్ షఫియుల్లా, కర్నూలులో నివసించే మోసగాడు.

— Syed Afzal, Warangal

విధి నిర్వహణలో మానవత్వం చాటిన మహిళా కానిస్టేబుల్



ఉప్పల్ : పోలీసు విధుల్లో బాధ్యతతో పాటు మానవత్వాన్ని చాటుకున్నారు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ మహిళా కోర్టు కానిస్టేబుల్ దీప. ఎల్‌బీ నగర్‌లోని ప్రత్యేక పోక్సో కోర్టుకు చంటిబిడ్డతో విచారణకు హాజరైన బాధితురాలికి ఆమె అండగా నిలిచారు.

విచారణ సమయంలో బిడ్డను చూసుకోవడంలో తల్లి ఇబ్బంది పడుతుండటాన్ని గమనించిన కానిస్టేబుల్ దీప, ఆ పసికందును తన చేతుల్లోకి తీసుకుని తల్లిలా ఆలనాపాలనా చూశారు. దీంతో బాధితురాలు ఎలాంటి ఇబ్బంది లేకుండా విచారణకు హాజరయ్యే అవకాశం కల్పించారు.

విధి నిర్వహణలో మానవీయ కోణాన్ని చాటుతూ పసిబిడ్డకు అండగా నిలిచిన దీపను న్యాయవాదులు, పోలీసు సిబ్బంది అభినందించారు. పోలీసు సేవల్లో క్రమశిక్షణతో పాటు కరుణ, సహానుభూతి కూడా ముఖ్యమని ఆమె తన చర్యతో చాటిచెప్పారు.

— Gaurav Bidkar

WEATHER

శోభనాద్రిపురంలో వింత రంగుల మేఘాలు సాయంత్రం ఆకాశాన్ని అలంకరించాయి



ఈ రోజు సాయంత్రం 5:45 గంటల సమయంలో శోభనాద్రిపురం పరిసరాల్లో ఆకాశం అసాధారణ రంగులతో ప్రకాశించింది. నీలిరంగు ఆకాశంలో ఎరుపు, నారింజ రంగు మేఘాలు విస్తరించి, ఒక ప్రాంతంలో మేఘాలు విస్ఫోటనం చెందినట్లుగా పైకి పొంగిన ఆకారంలో కనిపించాయి.

స్థానిక నివాసులు ఈ అరుదైన దృశ్యాన్ని ఆశ్చర్యంతో గమనించారు. సూర్యాస్తమయ కాంతి మేఘాలపై పడటం వల్ల ఈ రంగులు ఏర్పడినట్లు నిపుణులు భావిస్తున్నారు. ఈ ప్రకృతి అందాన్ని కెమెరాలో బంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా పంచబడ్డాయి.

ప్రకృతి ప్రేమికులు, ఫోటోగ్రాఫర్లు ఈ దృశ్యాన్ని ఆస్వాదిస్తూ, శోభనాద్రిపురంలో ఈ రకమైన వాతావరణ సంఘటనలు అరుదుగా జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సంఘటన స్థానికులకు ప్రకృతి అందాలపై కొత్త దృష్టి తెచ్చింది.

— JANGILI NAGARAJU

జన్ ఔషధి కేంద్రం ప్రారంభించబడింది



జన్ ఔషధి కేంద్రం ప్రధాన రోడ్ బాపూజి నగర్, కాజిపేట్, కాజిపేట్ మండలం, హనమ్కొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించబడింది. కేంద్ర నిర్వాహకులు జనరిక్ ఔషధాలు మరియు శస్త్రచికిత్స సామగ్రి తక్కువ ధరకు అందిస్తారు. దీనికి ప్రధాన మంత్రి గారు దేశవ్యాప్తంగా కేంద్రాలు తెరవడానికి ప్రయత్నిస్తున్నారు, ప్రధానంగా పేదలకు అధిక ధరల నుండి విముక్తి కల్పించడానికి ఉద్దేశ్యం.

— Syed Afzal, Warangal

SPORTS

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ వద్ద భారీ చిన్ జేసీబీ పడిపోయి ప్రమాదం తప్పింది



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ సమీపంలో లారీలో తరలిస్తున్న భారీ చిన్ జేసీబీ ఒక్కసారిగా కదులుతున్న లారీ నుంచి జారి రోడ్డుపై పడిపోయింది. ఈ ఘటనలో చిన్ జేసీబీ రోడ్డుపై పడిపోవడంతో సమీపంలో వాహనాలు, పాదచారులు లేనందున పెద్ద ప్రమాదం నివారించబడింది.

స్థానికులు ఈ ఘటనను చూసి ఊపిరి పీల్చుకున్నారు; ఎవరికీ గాయాలు లేకపోవడంతో పరిస్థితి తక్షణమే నియంత్రించబడింది. ప్రమాద సమయంలో రోడ్డుపై ఇతర వాహనాలు లేదా పాదచారులు లేనందున ప్రాణనష్టం జరగలేదు.

అయితే, స్థానికులు ఇటువంటి భారీ యంత్రాలను లారీలపై తరలించే సమయంలో తగిన భద్రతా చర్యలు, పటిష్టమైన బిగింపులు అవసరమని సూచించారు. అటువంటి చర్యలు లేకపోతే, వాహనాలు లేదా పాదచారులు రోడ్డుపక్కన ఉన్నప్పుడు కూడా ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు.

బస్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, సంబంధిత అధికారులు భద్రతా నియమాలను కఠినంగా అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

— Pothula Gandhi Babu

MLC అభ్యర్థి వారంగల్ మరియు హనమ్కొండ జిల్లా కోర్టులు మరియు నమోదు సహాయ డెస్క్‌ను సందర్శించారు - గ్రాడ్యుయేట్ MLC ఓటు నమోదు



కాంగ్రెసు MLC అభ్యర్థి, పేరు సర్వోతమ్ రెడ్డి, MLA నైని రాజేంద్ర రెడ్డి గారు, బస్వరాజు సరయ్య గారు, అలాగే చైర్మన్ గారు న్యాయవాదులతో పరిచయం చేసుకుని, గ్రాడ్యుయేట్ MLC అభ్యర్థికి వారి ఓటు వేయాలని అభ్యర్థించారు.

— Syed Afzal, Warangal

సెంకడలో రొబ్బ పుష్పలక్ష్మి ప్రచారం కమలం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సెంకడ గ్రామంలో బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థి రొబ్బ పుష్పలక్ష్మి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వాస్పరి శ్రీనివాస్, యువ మోర్చా అధ్యక్షుడు దేపూరు పండు, నాయకులు సాగిన నరేంద్ర ప్రసాద్‌తో పాటు మహిళా కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన ఇంటింటి ప్రచారంతో సెంకడ గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.

— Reporter Lammasingi Raju

రింతాడలో కూటమి అభ్యర్థి రొబ్బ పుష్పలక్ష్మి ఇంటింటి ప్రచారం పద్మం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి



అల్లూరిసీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ సెగ్మెంట్‌లో కూటమి బలపరిచిన బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థి రొబ్బ పుష్పలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెలరాజు, జిల్లాఉపాధ్యక్షుడు ప్రభాకర్ రావు, జిల్లాకార్యవర్గ సభ్యుడు వాస్పరి శ్రీనివాస్, యువమోర్చా అధ్యక్షుడు దేపూరు పండు, దాము తదితర నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పద్మం గుర్తుపై ఓటు వేసి రొబ్బ పుష్పలక్ష్మి కి మద్దతు తెలపాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. మండల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసం వద్ద గిరిజన మహిళల సందడి...



ఆదివాసీ సంప్రదాయ నృత్యాలతో ఎమ్మెల్యే నివాసంలో దీపావళి సందడి

బోథ్: దీపావళి పండుగను పురస్కరించుకుని తలమడుగు మండలంలోని సోనాపూర్, లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన ఆదివాసీ మహిళలు మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో సందడి చేశారు. గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి, ఆటపాటలు, సంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా సాగిన ఈ వేడుకలతో ఎమ్మెల్యే నివాసం పండుగ శోభను సంతరించుకుంది.

— M.SHIVA KUMAR

114 ఫిర్యాదులు



ఆదిలాబాద్ జిల్లాలో మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు షీ టీం, పోలీస్ అక్క సిబ్బంది నిరంతరం కృషి చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం నిర్వహించిన నెలవారీ సమీక్షలో అక్టోబర్లో షీ టీంకు 114 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వాటిపై స్పందించి 102 ఈ-పెట్టి కేసులు, 6 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు వెల్లడించారు. మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.

— M.SHIVA KUMAR

ఆదిలాబాద్: బాధితుల సమస్యలకు పరిష్కారం చూపాలి: ఎస్పీ



న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించే బాధితులకు అండగా నిలవాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 34 మంది బాధితులు తమ సమస్యలను నేరుగా ఎస్పీకి విన్నవించారు. ఫిర్యాదులను స్వీకరించిన ఆయన, బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

— M.SHIVA KUMAR

ఎమ్మెల్యే నివాసంలో ఆదివాసుల దీపావళి సందడి



బోథ్: దీపావళి పండుగను పురస్కరించుకుని తలమడుగు మండలంలోని సోనాపూర్, లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన ఆదివాసీ మహిళలు మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి, సాంప్రదాయ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు చేసిన నృత్యాలతో ఎమ్మెల్యే నివాసం పండుగ శోభను సంతరించుకుంది. వారి ఉత్సాహం, సందడితో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది

— M.SHIVA KUMAR

సిరికొండ: కన్నపూర్ గ్రామంలో దండారీ వేడుకల సందడి



సిరికొండ మండలం కన్నపూర్ గ్రామంలో దండారీ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. తెల్లటి వస్త్రాలతో గ్రామస్థులంతా ఒక్కటై దండారీ సంబరాల్లో పాల్గొని సందడి చేస్తున్నారు. పూర్వకాలం నుంచి వస్తున్న తమ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రకృతి ప్రేమికులు దీపావళి సందర్భంగా ఏటా దండారీ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు.

— M.SHIVA KUMAR

నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ: మండలంలోని బుద్దికొండ జీపీపరిధి రాజులతాండలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రూ.28 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజులతాండకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తాండ నుంచి పొచ్చర వరకు బీటీ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

జీకే వీధిలో ఎన్నికల బందోబస్తుపై పోలీసుల సమీక్ష 150 మంది పోలీస్ సిబ్బందితో ఎన్నికల భద్రతా ఏర్పాట్లు.. అధికారుల దిశానిర్దేశం




అల్లూరిసీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల బందోబస్తుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మొత్తం 150 మంది సిబ్బందిని కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ సమావేశంలో చింతపల్లి ఎస్‌డీపీఓ నిరంజన్ ఐపీఎస్, జీకే వీధి సీఐ, మహిళా డీఎస్పీ, ఎస్సై సురేష్‌తో పాటు ఏఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ బలగాలు, ఏఎన్ఎస్ పార్టీలతో కలిసి సుమారు 60 మందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని అధికారులు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని ఏఎస్పీ దిశానిర్దేశం చేశారు.

— Reporter Lammasingi Raju

జీకే వీధిలో ఎన్నికల బందోబస్తుపై పోలీసుల సమీక్ష 150 మంది పోలీస్ సిబ్బందితో ఎన్నికల భద్రతా ఏర్పాట్లు.. అధికారుల దిశానిర్దేశం



అల్లూరిసీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల బందోబస్తుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మొత్తం 150 మంది సిబ్బందిని కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ సమావేశంలో చింతపల్లి ఎస్‌డీపీఓ నిరంజన్ ఐపీఎస్, జీకే వీధి సీఐ, మహిళా డీఎస్పీ, ఎస్సై సురేష్‌తో పాటు ఏఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ బలగాలు, ఏఎన్ఎస్ పార్టీలతో కలిసి సుమారు 60 మందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని అధికారులు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని ఏఎస్పీ దిశానిర్దేశం చేశారు.

— Reporter Lammasingi Raju

జీకే వీధిలో ఎన్నికల బందోబస్తుపై పోలీసుల సమీక్ష 150 మంది పోలీస్ సిబ్బందితో ఎన్నికల భద్రతా ఏర్పాట్లు.. అధికారుల దిశానిర్దేశం



అల్లూరిసీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల బందోబస్తుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మొత్తం 150 మంది సిబ్బందిని కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ సమావేశంలో చింతపల్లి ఎస్‌డీపీఓ నిరంజన్ ఐపీఎస్, జీకే వీధి సీఐ, మహిళా డీఎస్పీ, ఎస్సై సురేష్‌తో పాటు ఏఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ బలగాలు, ఏఎన్ఎస్ పార్టీలతో కలిసి సుమారు 60 మందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని అధికారులు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని ఏఎస్పీ దిశానిర్దేశం చేశారు.

— Reporter Lammasingi Raju

బ్రేకింగ్ న్యూస్ మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం చిన్న వంగర బైపాస్ వద్ద కలకలం.. వలిగొండ–తొర్రూరు హైవే సమీపంలో



బ్రేకింగ్ న్యూస్

మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం చిన్న వంగర బైపాస్ వద్ద కలకలం..

వలిగొండ–తొర్రూరు హైవే సమీపంలో గుండె, లివర్‌ను పోలిన అవయవాలు పడినట్లు సమాచారం...

అవి మానవ అవయవాలా? జంతువుల అవయవాలా? అనే కోణంలో పోలీసుల విచారణ..

ఆరా తీస్తున్న పోలీసులు..

అవయవాల స్వభావంపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది..

— Bommeraboina Hareesh, Warangal

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై ఐటీడీఏ పీఓ తనిఖీ సీసీ కెమెరాలు, వీల్‌చైర్లు, ఓటర్ స్లిప్పుల పంపిణీపై అధికారులతో సమీక్ష



అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలోని పెదవలస హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, దివ్యాంగ ఓటర్ల కోసం వీల్‌చైర్ల అందుబాటు, ఓటర్ స్లిప్పుల పంపిణీపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ అన్నాజీ రావు, బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు), ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

ఐటీడీఏ పీఓ తనిఖీ సీసీ కెమెరాలు, వీల్‌చైర్లు, ఓటర్ స్లిప్పుల పంపిణీపై అధికారులతో సమీక్ష



అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలోని పెదవలస హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, దివ్యాంగ ఓటర్ల కోసం వీల్‌చైర్ల అందుబాటు, ఓటర్ స్లిప్పుల పంపిణీపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ అన్నాజీ రావు, బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు), ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

ఎన్నికల ప్రచారం ఎంపీటీసీ అభ్యర్థి బొబ్బిలి లక్ష్మణ్‌కు మద్దతుగా నాయకులు, కార్యకర్తల ర్యాలీ



అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలోని ఆర్వినగర్ వారపు సంతలో సోమవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ ఎన్నికల ప్రచారం, ర్యాలీ నిర్వహించారు. జీకే వీధి-3 ఎంపీటీసీ అభ్యర్థి బొబ్బిలి లక్ష్మణ్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంత ప్రాంగణంలో ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా లీలాప్రసాద్, అంజి, రాజారావు తదితర నాయకులు ఓటర్లను కలిసి పార్టీ అభ్యర్థికి మద్దతు కోరారు. ర్యాలీలో మహిళలు, యువకులు, పెద్దలు, స్థానిక గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి బొబ్బిలి లక్ష్మణ్‌ను గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్వినగర్ సంతలో నిర్వహించిన భారీ ర్యాలీ స్థానికంగా సందడి నెలకొల్పింది.

— Reporter Lammasingi Raju

తరఫున విస్తృత ప్రచారం జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా పర్యటించిన కూటమి నాయకులు



అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం సప్పర్ల గ్రామంలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా సోమవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థి రొబ్బ పుష్పలక్ష్మి, గాలికొండ ఎంపీటీసీ అభ్యర్థి కొర్ర కౌసల్య తరఫున బీజేపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామంలో పర్యటిస్తూ ఓటర్లను కలిశారు.ఈ సందర్భంగా నాయకులు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థి రొబ్బ పుష్పలక్ష్మి , ఎంపీటీసీ అభ్యర్థి కొర్ర కౌసల్యలకు కమలం గుర్తుపై ఓటు వేసి మద్దతు తెలపాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో పూజారి లక్ష్మణరావు, కొర్ర సూరిబాబు, పండ చిన్న, అరిమెల రాజు, ప్రభాకర్, శ్రీను తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju